జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజా జ్యోతి

ప్రతిఅక్షరం - ప్రజల కోసం

ఖమ్మం

బుధవారం 2 అక్టోబర్ 2024



కళ్లలో ఒత్తులేసుకొని కోటి ఆశలతో ఎదురుచూసిన కర్షకులను కనీస కనికరం లేకుండా నిలువునా వంచించింది కాంగ్రెస్ ప్రభుత్వం. రైతుభరోసా నుంచి మొదలుకొని రుణమాఫీ దాకా అన్నింటా దగా చేసింది. చివరికి సీజన్ ముగిసినా చిల్లిగవ్వ కూడా చేతికి అందించలేదు. రోజుల తరబడి ఎదురుచూసిన రైతులు మళ్లీ షావుకార్ల దగ్గరకు వెళ్లి పంటల పెట్టుబడి కోసం వడ్డీకి డబ్బులు తెచ్చుకున్నారు. సీజన్ ముగిసే నాటికి రైతుభరోసా అందించినా నాలుగు నెలల వడ్డీ కలిపి సేటుకు చెల్లించేద్దామనుకున్నారు.

# భరోసా ఏమాయె ?

- నేటితో ముగిసిన 'వానకాలం' వ్యవసాయ సీజన్
- కానీ.. నేటికీ అందని 'పంటల పెట్టుబడి సాయం'
- మళ్లీ అప్పులు తెచ్చి పంటలు సాగుచేసిన అన్నదాతలు
- కేసీఆర్ ప్రభుత్వంలో ఠంచనుగా అందిన 'రైతుబంధు'
- గత కేసీఆర్ పాలనను గుర్తుకు తెచ్చుకుంటున్న అన్నదాతలు

2 లో



తల్లీరావే బతుకమ్మ..

## తెలంగాణ పూలసింగిడి

- బతుకమ్మ వచ్చె.. పూల పండుగ తెచ్చె.. పల్లెల్లో గౌరమ్మ సంబురాలు షురూ..
- నేడు ఎంగిలి పూల బతుకమ్మ మొదలు
- 10న సద్దుల బతుకమ్మతో సమాప్తం
- 9 రోజులపాటు జగన్మాత ఉత్సవాలు



ఖమ్మం

ప్రపంచంలోనే అరుదైన పూలపండుగ బుధవారం నుంచి ఇంటింటా సందడి చేయనుంది. 'ఇంతి'ంతై విశ్వవాప్తమై సంస్కృతీ సంప్రదాయాలకు పెద్దపీట వేస్తున్న బతుకమ్మ ఆగమనంతో ఇంటిల్లిపాదికీ సంబురమే. ప్రకృతి వరప్రసాదమైన ఈ పూల పండుగలో చిన్నారుల నుంచి వృద్ధుల వరకు భక్తిశ్రద్ధలతో మమేకమవుతారు. తొమ్మిది రోజులు జగన్మాత స్వరూపులైన మహాగౌరి, - మిగతా3లో

## 'ప్రాంగణం'లో సందడి

విద్యార్థులు, ప్రయాణికులతో కొత్తగూడెం బస్టాండ్ కిటకిట



కొత్తగూడెం

విద్యార్థులు, ప్రయాణికులతో కొత్తగూడెం బస్టాండ్ కిటకిటలాడింది. విద్యాసంస్థలకు ప్రభుత్వం బుధవారం నుంచి సెలవులు ప్రకటించిన విషయం తెలిసిందే. దీంతో మంగళవారం మధ్యాహ్నం నుంచే హాస్టళ్లు, వసతి గృహాల్లో ఉండి చదువుకుంటున్న తమ పిల్లలను తీసుకెళ్లేందుకు తల్లిదండ్రులు అక్కడికి చేరుకున్నారు. పిల్లలతోపాటు సామగ్రిని తీసుకొని బస్టాండ్‌కు చేరుకోవడంతో ప్రాంగణమంతా సందడిగా మారింది. దీనికితోడు ఉచిత బస్సు ప్రయాణం కావడంతో పిల్లలను తీసుకెళ్తున్న తల్లులు దాదాపు బస్సుల్లోనే తమ గమ్యస్థానాలకు చేరుకునేందుకు ఆసక్తి చూపారు. అయితే ప్రయాణికుల రద్దీకి అనుగుణంగా బస్సులు లేకపోవడంతో ప్రయాణికులు ఒకింత అసహనానికి గురయ్యారు. ప్లాట్‌ఫాంపైకి వచ్చిన బస్సులను ఎక్కేందుకు పోటీపడ్డారు.

# భరోసా ఏమాయె ?

**భద్రాద్రి కొత్తగూడెం,**

కానీ కాంగ్రెస్ సర్కారు చేసిన మోసంతో తలలు పట్టుకొని పొలంలో కూర్చుంటున్న దయనీయ దృశ్యాలు ఉమ్మడి జిల్లాలో కలిచివేస్తున్నాయి. గత ప్రభుత్వంలో ఠంచనుగా అందిన రైతుబంధుతో రాజసాన్ని పొందిన రైతులందరూ.. నేడు పంటల సాయం కోసం రేయింబవళ్లూ ఎదురుచూస్తున్నారు. గత కేసీఆర్ పాలనలో సీజన్‌కు ముందుగానే అందిన పెట్టుబడి సాయంతో సాగు సరంజామానంతా ముందే సిద్ధం చేసుకొని ఉన్న సంగతులను మననం చేసుకుంటున్నారు. కేసీఆర్ తమ వెంట లేని లోటు స్పష్టంగా కన్పిస్తోందంటూ సహచర సాగుదారులతో సంభాషిస్తున్నారు.

అనేక రైతు సంక్షేమ పథకాలకు కొర్రీలు పెట్టుకుంటూ వస్తున్న కాంగ్రెస్ సర్కారు.. రైతుభరోసా పథకంలో కూడా వానకాలం సీజన్‌కు రాంరాం చెప్పినట్లుగానే కన్పిస్తోంది. వానకాలం సీజన్ ప్రారంభానికి ముందే అందాల్సిన పంటల పట్టుబడి సాయం ఇంకా అందనేలేదు. అన్నదాతల ఎదురుచూపులతోనే కాలం గడిచిపోయింది. సరిగ్గా నేటితో వానకాలం సీజనే ముగిసిపోయింది. అంటే దాదాపు నాలుగు నెలలపాటు 'అదిగో.. ఇదిగో..' అంటూ కాంగ్రెస్ పాలకులు కాలయాపన చేశారు తప్ప కర్షకులు అప్పులకు పోకుండా పంటల పెట్టుబడి అందించలేదు.

ఈ వానకాలం సీజన్‌లో ఖమ్మం జిల్లా రైతులు 4.40 లక్షల ఎకరాల్లో వివిధ రకాల పంటలు వేశారు. ఇప్పటికే పెసర పంట చేతికొచ్చింది. మార్కెట్లో విక్రయానికీ వెళ్తోంది. మరో వారం పది రోజుల్లో వరి, పత్తి పంటలు కూడా చేతికి రానున్నాయి. జూన్‌లో మొదలయ్యే వానకాలం సీజన్.. సెప్టెంబర్‌తో ముగుస్తుంది. అక్టోబర్‌తో ప్రారంభమయ్యే యాసంగి సీజన్ జనవరి, ఫిబ్రవరి నెలల్లో పూర్తవుతుంది. అయితే, ఎకరానికి రూ.15 వేలు ఇస్తామంటూ గొప్పలు చెప్పి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం వానకాలం సీజన్ ముగిసిపోయినా నేటికీ నయాపైసా జమచేయలేదు.

కాంగ్రెస్ సర్కారు కాలయాపనతో వేసారిన రైతులు మళ్లీ వడ్డీ వ్యాపారుల తలుపు తడుతున్నారు. అప్పులు దొరకని రైతులు కొందరు తమ పంట చేలను బీడుగా వదిలేయగా.. తక్కువ పెట్టుబడి దొరికిన మరికొందరు రైతులు పంట విస్తీర్ణాన్ని తగ్గించారు. ఇదే సమయంలో వచ్చిన వర్షాలు, వరదలు వారిని మరోసారి దెబ్బతీశాయి. ఇప్పుడు మొదలయ్యే యాసంగికి కూడా రైతుభరోసా అందకపోతే ఇంకోసారి కూడా అప్పులతోనే సాగుకు సన్నద్ధం కావాల్సిన పరిస్థితి ఏర్పడుతుంది. ఖమ్మం జిల్లాలో ప్రతి వానకాలం సీజన్‌లో 3.10 లక్షల మంది రైతులకు గాను సుమారు రూ.350 కోట్ల మేర రైతుబంధు నిధులు అందేవి. రెండు సీజన్లకు కలిపి ఇంచుమించుగా రూ.550 కోట్ల నిధులు రైతుల ఖాతాల్లో జమ అయ్యేవి. కానీ నేడు నయాపైసా లేదు.భద్రాద్రి జిల్లాలో 4,77,538 ఎకరాల్లో అన్నదాతలు వివిధ పంటలను సాగుచేస్తున్నారు. వీటిల్లో ఏ ఒక్క ఎకరానికి కూడా ఈ సీజన్‌లో రైతుభరోసా పంటల పెట్టుబడి సాయం అందలేదు. గత కేసీఆర్ ప్రభుత్వంలో ఈ జిల్లాలో 1,20,163 మంది సాధారణ రైతులతోపాటు 22,036 మంది పోడు రైతులకు కలిపి రూ.213 కోట్లకు పైగా రైతుబంధు సాయం అందేది. దీంతో ఇక్కడ ఏటికేడు సాగు విస్తీర్ణం పెరిగేది. ఇప్పుడా జాడే లేకుండాపోయింది. ఇక యాసంగి యాక్షన్ ప్లాన్ ఊసు కూడా కన్పించడం లేదు.

# తల్లీరావే బతుకమ్మ.. తెలంగాణ పూలసింగిడి

-మొదటిపేజీ తరువాయి

మహాలక్ష్మి, మహాసరస్వతి సహా వివిధ అవతారాలను విభిన్న రీతుల్లో పూజిస్తారు. శతాబ్దాల తరబడి జరుపుకుంటున్న ఈ పండుగ తెలంగాణ రాష్ట్రం సిద్ధించాక కొత్త సొబగును సంతరించుకుంది. రాష్ట్రం సిద్ధించిన నాటి నుంచి బతుకమ్మ అధికారిక పండుగగా కొనసాగుతోంది. తొమ్మిది రోజులపాటు బతుకమ్మ పండుగను మహిళలు ఘనంగా జరుపుకుంటారు.

**బతుకమ్మ విశిష్టత..**

హైందవ సంప్రదాయంలో కల్యాణం, గృహప్రవేశం, వినాయకచవితి, దీపావళి, వ్రతాలు నిర్వహించేటప్పుడు పసుపుతో గౌరీమాతను తయారు చేసి పూజిస్తారు. బతుకమ్మను పేర్చేటప్పుడు కూడా గౌరీమాతను తయారు చేసి పెడతారు. బతికించి, కోరికలు తీర్చే గౌరీమాతను బతుకమ్మగా మహిళలు పూజిస్తారు. పెళ్లి వయసు గల యువతులు మంచి భర్త రావాలని, వివాహమైన స్త్రీలు తన భర్త వందేళ్లు ఆయురారోగ్యాలతో బాగుండాలని, తన పసుపు కుంకుమలు కాపాడాలని బతుకమ్మను పూజించడం ఈ పండుగ విశిష్టత.

**ఆటాపాట, అలంకరణే అందం..**

బతుకమ్మ పండుగలో ఆటపాటలు ప్రత్యేకం. అలంకరణల్లో విశిష్టత కనిపిస్తుంది. బతుకమ్మను పేర్చేటప్పుడు రెండు, ఐదు, ఏడు రకాల పూలు వినియోగిస్తారు. ఊరేగింపుగా నిమజ్జనానికి తీసుకెళ్తారు. చెరువులో నిమజ్జనం చేసి వివిధ రకాలైన పిండివంటలను ఆరగిస్తారు. చెరువు మట్టిని తెచ్చి ముత్తయిదువులు వాయినాలు ఇచ్చుకుంటారు. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా బుధవారం పితృ అమావాస్యతో మొదలయ్యే ఈ వేడుకలు ఈ నెల10 వరకు జరుగనున్నాయి.

**నేడు ఎంగిలిపూల బతుకమ్మ..**

బుధవారం నాడు ఎంగిలిపూల బతుకమ్మతో ఉత్సవాలు ప్రారంభమవుతాయి. రెండో రోజు అటుకుల బతుకమ్మలో సప్పడి పప్పు, బెల్లం, అటుకుల ప్రసాదం వినియోగిస్తారు. మూడో రోజు ముద్దపప్పు బతుకమ్మలో ముద్దపప్పు, బెల్లం, పాలతో ప్రసాదం వినియో గిస్తారు. నాలుగో రోజు నాన బియ్యం బతుకమ్మలో పాలు, బెల్లం, నానేసిన బియ్యంతో ప్రసాదం వినియోగిస్తారు. ఐదో రోజున అట్ల బతుకమ్మను బియ్యం నానబెట్టి దంచిన పిండితో తయారుచేసిన అట్ల (దోశలు) ప్రసాదం వినియోగిస్తారు. ఆరో రోజున అలిగిన బతుకమ్మలో బతుకమ్మ అలిగినట్లుగా భావించి ఆ రోజు బతుకమ్మలు పేర్చరు. ఆడరు. ఏడో రోజున వేపకాయల బతుకమ్మలో సకినాలు చేసే పిండితో వేప కాయలంత పరిమాణంలో ముద్దలుగా చేసి నూనెలో వేయించిన వంటకం ప్రసాదంగా వినియోగిస్తారు. ఎనిమిదో రోజున వెన్నముద్దల బతుకమ్మలో నువ్వులు, వెన్న, బెల్లం, నెయ్యితో తయారుచేసిన ఫలహారం వినియోగిస్తారు. తొమ్మిదో రోజున సద్దుల బతుకమ్మలో ఐదు రకాల సద్దుల అయిన ఫలహారం, పెరుగన్నం, చింతపండు పులిహోర, సద్ది, కొబ్బరి తురుము, నువ్వుల పొడి కలిపిన సద్ది ఫలహారం వినియోగిస్తారు. ఇలా తొమ్మిది రోజులపాటు బతుకమ్మ ఆడిపాడిన మహిళలు సద్దుల బతుకమ్మ రోజున అంగరంగ వైభవంగా బతుకమ్మల సామూహిక నిమజ్జనోత్సవాన్ని జరుపుతారు. బతుమ్మకను సాదరంగా సాగనంపుతారు.

**పల్లెపల్లెనా పూలసింగిడి..**

మంగళవారం నుంచి పల్లెపల్లెనా పూలసింగిడి పులకించనుంది. పూలను కొలిచే పుణ్యమైన బతుకు పండుగలో పాల్గొనేందుకు ఇప్పటికే ఆడబిడ్డలు తమ తల్లిగారిళ్లకు చేరుకున్నారు. దీంతో పల్లెలు, పట్టణాలు సందడిగా కన్పిస్తున్నాయి. పట్టణాలు బతుకమ్మ బుట్టలు, వివిధ రకాల పూల విక్రయాలకు సిద్ధంగా ఉన్నాయి. ఇటీవలి వర్షాలకు జలాశయాలకు నీళు చేరడంతో బతుకమ్మ ఘాట్‌లు కూడా సిద్ధమయ్యాయి. గ్రామాల్లోని వాగులు, వంకలు, చెరువులు, కుంటలు జలకళతో ఉన్నాయి. పూలపండుగ కోసం తీరొక్క పూలను సేకరించే పనిలో యువతులు, బాలికల సోదరులు నిమగ్నమయ్యారు.

**బతుకమ్మ ఆవిర్భావంపై కథనాలు**

బతుకమ్మ పుట్టపై గ్రామీణులు పాడుకునే పాటల్లో పలు అంశాలతోపాటు చారిత్రక నేపథ్యం గల కథలూ ఉన్నాయి. క్రీస్తుశకం 300 ఏళ్ల కాలంలో దక్షిణ భారతదేశాన్ని చాళుక్యులు పరిపాలించేవారు. తెలంగాణ ప్రాంతానికి చెందిన వీరి వంశస్తుడైన ధర్మంగధుడు అనే రాజుకు సంతానం లేదు. చాలా ఏళ్ల తరువాత జన్మించిన ఏకైక కుమార్తెకు లక్ష్మి అని పేరు పెట్టాడు.

## శ్రీ చైతన్య పాఠశాలలో ముందస్తు బతుకమ్మ సంబురాలు



మంచిర్యాల జిల్లా ప్రతినిధి,అక్టోబర్ 01 (ప్రజా జ్యోతి):మంచిర్యాల పట్టణంలో గల శ్రీ చైతన్య పాఠశాలలలో మంగళవారం రోజన నిర్వహించిన ముందస్తు బంతుకమ్మ సంబురాలు అంబరాన్నంటాయి. విద్యార్థులు, ఉపాధ్యాయులు బతుకమ్మ పాటలు, ఆటలతో సంబరాలు జరుపుకున్నారు. ముందుగా వివిధ రకాల పులతో 9 ఫీట్ల ఎత్తులో బతుకమ్మను పేర్చి పూజించడం జరిగింది. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యయులు జోబిన్ మాట్లాడుతూ పూలను దేవతగా భావించి పూజించే సంసృతి మన తెలంగాణల ప్రజలదని, ఇది ఎంతో గర్వకారణం అని కొనియాడారు. భవిష్యత్ తరాలకు తెలంగాణ యశ, భాష, సంస్కృతి, సాంప్రదాయాల గొప్పతనం తెలపటానికి పాఠశాలలో బతుకమ్మ ఉత్సవాలు ఘనంగా నిర్వహిఒచడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డీన్ రాజ్ కుమార్, ఇంచార్జిలు, జోనల్ పి.ఈ.టి రాజేందర్, ఎఓ విలాస్, ఉపాద్యాయులు పాల్గొన్నారు. పాఠశాల చైర్మెన్ శ్రీధర్, డైరెక్టర్ శ్రీవిద్య, ఎజిఎం అరవింద్, కి ఆర్డినేటర్ నాగరాజు తెలంగాణ ప్రజలకు, పాఠశాల ఉపాధ్యాయులకు, విద్యార్థిని విద్యార్థులకు, తల్లిదండ్రులకు బతుకమ్మ, దసరా శుభ్యాంక్షలు తెలియజేశారు.

## అల్ఫోర్స్ పాఠశాలలో ముందస్తు బతుకమ్మ సంబరాలు






పాఠశాల ప్రిన్సిపల్ రాజమణి

మంచిర్యాల జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 01 (ప్రజా జ్యోతి):మంచిర్యాల జిల్లా కేంద్రంలోని స్థానిక బైపాస్ రోడ్ లో గల ఆల్ఫోర్స్ పాఠశాల ఆధ్వర్యంలో బతుకమ్మ సంబరాలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ రాజమణి మాట్లాడుతూ.. పండుగలు మత సామరస్యానికి ప్రతీకలని, ఐక్యతకు నిదర్శనమని అన్నారు. సహజ సిద్ధంగా దొరికే రంగురంగుల పూలతో బతుకమ్మను నిర్వహిస్తారని, సాంస్కృతిక చిహ్నాం అని తొమ్మిది రోజుల పూల సంబరం తెలంగాణ సంస్కృతి, సాంప్రదాయాలకు ప్రతీకగా నిలిచేది బతుకమ్మ పండుగ అన్నారు. తెలంగాణ ప్రభుత్వం బతుకమ్మను ఎంతో ప్రతిష్టాత్మకంగా రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహిస్తోందని ప్రిన్సిపల్ అన్నారు. అనంతరం బతుకమ్మ పండుగ విశిష్టతను విద్యార్థులకు తెలియజేశారు. విద్యార్థిని విద్యార్థులు, మహిళా ఉపాధ్యాయులు పాల్గొని రంగురంగుల పూలతో బతుకమ్మను పేర్చి ఆటపాటలతో అలరింప చేశారు. అనంతరం విద్యార్థులకు మిఠాయిలు అందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ తో పాటు ఉపాధ్యాయులు, మహిళా ఉపాధ్యాయులు, పాఠశాల సిబ్బంది, పేరెంట్స్ కమిటీ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా బతుకమ్మ సంబరాలు







బోథ్, అక్టోబర్ 1 (ప్రజా జ్యోతి): బోథ్ మండలం సోనాల గ్రామంలోని వివేకానంద పాఠశాలలో మంగళవారం ముందస్తు బతుకమ్మ సంబరాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సహజ సిద్ధమైన వివిధరకాల పూలతో బతుకమ్మలను పేర్చి పూజా కార్యక్రమాలను నిర్వహించారు. అనంతరం మహిళా ఉపాధ్యాయులు విద్యార్థులతో కలిసి కోలాటాలు వేస్తూ నృత్యాలను చేశారు. ముఖ్యంగా విద్యార్థులు చాలా ఉత్సాహంతో కోలాహలంగా కోలాటాలు వేస్తూ బతుకమ్మ పాటలను ఆలపిస్తూ బతుకమ్మ ఆడిన దృశ్యాలు చూపరులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. అలాగే ఈ వేడుకలో స్థానిక మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు కృష్ణ చైతన్య, ఇస్తారి, శుద్దోధన్ ఉపాధ్యాయులు, కాలనీలోని మహిళలు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఉరేసుకుని వివాహిత మృతి..



ఉట్నూర్ అక్టోబర్ 01 (ప్రజాజ్యోతి): ఉట్నూర్ మండలం హస్నాపూర్ (మారుగూడ)కు చెందిన వివాహిత కాజల్ (25) ఇంట్లో ఉరేసుకొని ఆత్మహత్య చేసుకుంది. హస్నాపూర్ కు చెందిన కాజల్కు ఐదేళ్ల కిందట మహారాష్ట్రకు చెందిన యువకుడితో వివాహమైంది. వీరికి సంవత్సరన్నర పాప ఉంది. భార్యాభర్తల గొడవలతో ఇద్దరు ఒక సంవత్సరం నుండీ వేరువేరుగా నివాసం ఉంటున్నారు. తాన పాపను భవిష్యతులో ఎలా పోషించుకోవాలని మనస్థాపంతో జీవితంపై విరక్తి చెంది ఇంట్లో ఉరేసుకొని మృతి చెందిందని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు. ఉట్నూర్ ఎస్సై మనోహర్ తెలిపారు.

## ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ప్రతిజ్ఞ



ఉట్నూర్ అక్టోబర్ 01 (ప్రజా జ్యోతి): ప్రభుత్వ జూనియర్ కళాశాల ఉట్నూర్ నందు ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో "స్వచ్ఛత హి సేవ" కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ చేరాల లక్ష్మణ్ ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో భాగంగా ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు సమాజంలో వారు చేయవలసిన సేవలు మరియు సమాజంలో వారి పాత్ర గురించి ప్రిన్సిపాల్ ధనరాజు విద్యార్థులకు చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు శ్రీనివాస్ సువర్ణ శ్రీలత గణేష్ వినోద్ తిరుపతి సుజాత సవిన్ దశరథ్ రూప శివ ప్రసాద్ మరియు అద్యాపకేత్రులు అధిక సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు

# వేడుకగా ప్రపంచ వృద్ధుల దినోత్సవం




రామకృష్ణాపూర్, అక్టోబర్ 01(ప్రజాజ్యోతి): తెలంగాణ బలహీన వర్గాల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో మంగళవారం రామకృష్ణపూర్ పట్టణంలోని సంఘం కార్యాలయంలో ప్రపంచ వృద్ధుల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సీనియర్ సిటిజన్స్, విశ్రాంత కార్మికులు లక్కాకుల రాజయ్య, బాబురావులను ఘనంగా సత్కరించారు. అనంతరం టీబీఎస్ఎస్ వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షులు మాట్లాడుతూ కుటుంబ సంక్షేమానికి సర్వశక్తులు ధారపోసి తుది దశలో వృద్ధులు ఎన్నో సమస్యలను ఎదుర్కొంటున్నారని, కన్న బిడ్డలు వారిని సరిగ్గా పట్టించుకోవడంలేదని అన్నారు. ప్రపంచవ్యాప్తంగా ప్రతి ఆరుగురు వృద్ధుల్లో ఒకరు శారీరక, మానసిక, ఆర్థిక, లైంగిక వేధింపులకు గురి అవుతున్నట్లు అధ్యయనాలు వెల్లడిస్తున్నాయని అన్నారు. వృద్ధుల సంఖ్య పెరిగే కొద్దీ ప్రభుత్వంపై ఆర్థిక భారం పడుతుందని తద్వారా దేశాభివృద్ధి సైతం కుంటుపడుతుందన్నారు. ఈ క్రమంలో ప్రభుత్వాలు వృద్ధుల సంక్షేమం, భద్రతకు అధిక ప్రాధాన్యం ఇవ్వాలన్నారు. అందుకోసం ప్రత్యేక చట్టాలు అమలు చేయాలన్నారు. దీనితోపాటు సరైన వైద్య చికిత్సలు కౌన్సిలింగ్ అందించడంపై పాలకులు దృష్టి సారించాలన్నారు. ప్రధానంగా వృద్ధుల కోసం అమలు చేస్తున్న పథకాలపై విస్తృత అవగాహన కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో జాతీయ అవార్డు గ్రహీత కొమ్ము శ్రీనివాస్, సంఘం జిల్లా సభ్యులు మాడుగుల కుమార్, లవ కుమార్, వలస శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ఆకేనపల్లి ప్రభుత్వ పాఠశాలలో బతుకమ్మ సంబరాలు









బెల్లంపల్లి, అక్టోబర్ 01(ప్రజా జ్యోతి) : మంచిర్యాల జిల్లా: బెల్లంపల్లి పట్టణకేంద్రంలోని ఆకేనపల్లి మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో అంగరంగ వైభవంగా బతుకమ్మ సంబరాలను నిర్వహించారు ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు మరియు పిల్లల మాతృమూర్తులనూ పసుపు కుంకుమ గంధం పెట్టి వారిని ఆహ్వానించారు, అందరూ తీరొక్క పువ్వులను సేకరించి రంగురంగుల బతుకమ్మలను పేర్చారు మన తెలంగాణలో సాంప్రదాయకంగా తరతరాల నుండి వస్తున్నటువంటి బతుకమ్మ ఆటలను ప్రైవేటు డీజే పాటలను అనుసరించకుండా నాటి విలువైన అర్థాలతో కూడిన పాటలను పాడుకుంటూ చప్పట్లు కొట్టుకుంటూ మన తెలంగాణ బతుకమ్మ పండుగను పిల్లలు పెద్దలు అందరూ కలిసి ప్రభుత్వ పాఠశాలలో అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు జేరిపోతుల రాజేశ్వరి, ఉపాధ్యాయురాలు కే జ్యోతి, వివో తోకల వనిత, అంగన్వాడి టీచర్ సాన పద్మ, విద్యార్థుల తల్లులు సిద్ధం సత్యమ్మ, ఎగ్గే రవీణ, యాదనవేణి స్వప్న, కాలువ సత్యావతి, గుమ్ముల కమలమ్మ, రవళి, తోటపల్లి సుజాత, తదితరులు పాల్గొన్నారు.

## నూతన కోర్టును నిర్మాణాన్ని సందర్శించిన మంచిర్యాల జిల్లా న్యాయమూర్తి



బెల్లంపల్లి అక్టోబర్ 01(ప్రజా జ్యోతి) : బెల్లంపల్లిలో నూతనంగా నిర్మిస్తున్న కోర్టును మంచిర్యాలజిల్లా న్యాయమూర్తి బోయ శ్రీనివాసులు, ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి సంపత్, బెల్లంపల్లి సివిల్ జూనియర్ కోర్ట్ జడ్జ్ ముకేశ్ తో కలిసి సందర్శించారు. భవన నిర్మాణ పనులు అడిగి తెలుసుకున్నారు. త్వరగా నిర్మాణం చేపట్టినా కోర్ట్ భవనాన్ని అందుబాటులోకి తీసుకురావాలన్నారు. న్యాయమూర్తి బోయ శ్రీనివాసులు. భవన నిర్మాణ పనులు అడిగి తెలుసుకున్నారు. నిర్మాణ పనులు పూర్తి చేసి కోర్టు భవనాన్ని త్వరగా అందుబాటులోకి తీసుకు రావాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ సివిల్ జడ్జ్ సంపత్, బెల్లంపల్లి సివిల్ జూనియర్ కోర్టు జడ్జ్ ముఖేష్, బెల్లంపల్లి బార్ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

# జ్ఞాపకార్థంగా సాయి భోజన్





## ప్రభుత్వ ఆసుపత్రిలో కార్యక్రమం

### బాయిజమ్మ సాయి సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహణ

బెల్లంపల్లి, అక్టోబర్ 01(ప్రజా జ్యోతి) : బెల్లంపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో జి అర్జున్ జ్ఞాపకార్థకంగా మంగళవారం మధ్యాహ్నం సనాతన ధర్మ బాయిజమ్మ సాయి భక్తి ప్రచార ధార్మిక సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో దాతలు రాందేవ్ లేడీస్ ఎంపోరియం చాముండా ఎలక్ట్రికల్ సహకారంతో గర్భిణులకు బాలింతలకు, దయాలసిస్ రోగులకు, అన్నార్తులకు సాయి భోజన్ అన్నదానం చేసినట్లు ట్రస్ట్ వ్యవస్థాపకులు డాక్టర్ కాంపల్లి శంకర్ -రాజేశ్వరి తెలిపారు. ఈ సందర్భంగా ఆస్పత్రిలోని, గర్భిణీలు, బాలింతలు, రోగులు, అన్నార్తులు, ఆసుపత్రి సిబ్బంది, సాయి భోజన్ అన్నదాన కార్యక్రమాన్ని వినియోగించుకున్నారు. వారందరూ అన్నదానం చేయడం పట్ల సంతృప్తి వ్యక్తం చేస్తూ, బాయిజమ్మ సాయి సేవా ట్రస్ట్ వారికి మరియు దాతలకు కృతజ్ఞతలు తెలిపారు.ట్రస్ట్ ద్వారా "ఆకలితో ఉన్నవారిని అతిథి సత్కారంతో ఆదరిద్దాం-అన్నదానంతో తృప్తి పరుద్దాం" అని ట్రస్ట్ వ్యవస్థాపకులు డాక్టర్ కాంపల్లి శంకర్-రాజేశ్వరి పిలుపునిచ్చారు. సేవే లక్ష్యం, సేవే మార్గంతో ట్రస్ట్ కొనసాగు తుందని,మానవ సేవే మాధవ సేవ అని త్రివిద్య, శ్రవిద్య, త్రయాక్షర్ గార్లు తెలిపారు ఈ సేవా కార్యక్రమములో ట్రస్ట్ మేనేజర్ బొద్దున సతీష్, సభ్యులు జక్కం తిరుపతి, ఉషశ్రీ సేవకులు ఈగు రవు భాస్కర్, కోలా గోపాల్, పోతురాజుల తిరుపతి కాదపాక మహేం దర్, కొండ శ్రీధర్, వినయ్, మల్లేష్, జితేందర్ కుమార్, మహేందర్ ప్రజా పత్,రమేష్ మాలి,విక్రమ్‌కుమార్ డాక్టర్ లు ఆసుపత్రి సిబ్బంది, మీడియా సిబ్బం ది,దాతలు ,తదితరులు పాల్గొన్నారు. బాయిజమ్మసాయి సేవా ట్రస్ట్ ద్వా రా అన్నదానం, సాయం అందించాలని అనుకునేవారు ట్ర స్ట్ మేనేజ ర్ 8106550532, ఫౌండర్స్ 9959269975, 994 90 41 595 సంప్రదించాలని కోరారు.

# వైభవంగా పూల పండుగ





## ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బతుకమ్మ సంబరాలు

### మహిళా సాధికారత, సాంస్కృతిక విభాగాలు, ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో కార్యక్రమం

### ఆద్యంతం ఆకట్టుకున్న విద్యార్థినుల ఆటపాటలు



బెల్లంపల్లి, అక్టోబర్ 01(ప్రజా జ్యోతి) : బెల్లంపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మంగళవారం నిర్వ హించిన బతుకమ్మ సంబరాలు అంబ రాన్నంటాయి. తీరొక్క పూల పండుగ వైభ వంగా జరిగింది. దస రా సెలవులకు ముం దు చివరి పని దినం అయిన మంగ ళ వారం కళాశాలలో పెద్ద ఎత్తున బతుకమ్మ సంబరాలకు ఏర్పాట్లు చేశారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కాంపల్లి శంకర్ అధ్యక్షతన ఈ కార్యక్రమం జరిగింది. మహిళా సాధికారత విభాగం, సాంస్కృతిక విభాగం, ఎన్ఎస్ఎస్ ల సంయుక్త ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం చేపట్టారు.

బతుకమ్మ ఆటలు.. సంప్రదాయ పాటలు..బతుకమ్మ బతుకమ్మ ఉయ్యాలో బంగారు బతుకమ్మ ఉయ్యాలో అంటూ బతుకమ్మ ఆటపాటలు ఆకట్టుకున్నాయి. కళాశాల మహిళా అధ్యాపకులు మరియు విద్యార్థినులు సంప్రదాయ వస్త్రధారణలో హాజరై బతుకమ్మ ఆడారు. ఇతర అధ్యాపకులు అందరూ కూడా బతుకమ్మ సంబరాల్లో భాగస్వామ్యం అయ్యారు. మంగళవారం ఉదయం నుంచి సాయంత్రం వరకు కళాశాల ప్రాంగణం అంతా కళకళలాడింది.మళ్ల ఏడాదికి మళ్ల రా బతుకమ్మ సాయంత్రం వరకు బతుకమ్మ ఆడిన విద్యార్థినులు, అధ్యాపకులు సాయంత్రానికి బతుకమ్మలను స్థానిక పోచమ్మ చెరువులో నిమజ్జనం చేశారు. ఆనందంగా సత్తుపిండి, మిఠాయిలు పంచుకున్నారు. మల్ల ఏడాదికి మళ్ళీ రా బతుకమ్మ అంటూ ఘనంగా వీడ్కోలు పలికారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కాంపల్లి శంకర్, వైస్ ప్రిన్సిపాల్ మేడ తిరుపతి, మహిళా సాధికారత విభాగం కోఆర్డినేటర్ ఎంఎ రేష్మ, సాంస్కృతిక విభాగం కన్వీనర్ టి రేణు బాబు గౌడ్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ గజెల్లి మోహన్, అసిస్టెంట్ ప్రొఫెసర్లు, అధ్యాపకులు, బోధనేతర సిబ్బంది, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# దళిత సంఘాల కోరిక మేరకు దళిత సంఘాల ఐక్యవేదిక అధ్యక్షునిగా చిలుక రాజనర్సు మళ్లీ ఎన్నిక



బెల్లంపల్లి అక్టోబర్ 01(ప్రజా జ్యోతి) : బెల్లంపల్లి పట్టణంలోని ఎస్సీ కమ్యూనిటీ హాల్లో(అంబేద్కర్ భవన్ )లో దళిత సంఘాల ఐక్యవేదిక అధ్యక్షుడు గోమాస రాజ%శీ% గారి అధ్యక్షతన అత్యవసర సమావేశం జరిగి0ది ఈ యొక్క సమావేశంలో గతంలో మూడు నెలల క్రితం దళిత సంఘాల అధ్యక్ష పదవికి తన వ్యక్తిగత కారణాల చేత రాజీనామా చేసిన దళిత సంఘాల ఐక్యవేదిక అధ్యక్షుడు చిలక రాజనర్సు గారి ని దళిత సంఘాల ఐక్యవేదిక నాయకులు వెళ్లి కలిసి సంఘం ఐక్యత కోసం ఎస్సీ కమిటీ భవన నిర్మాణం కోసం అభివృద్ధి కోసం కలిసి పని చేయవలసినదిగా కోరడం జరిగినది దానికి గత అధ్యక్షుడు శ్రీ చిలక రాజనర్సు సానుకూలంగా స్పందించి కారణంగా దళిత సంఘాల ఐక్యవేదిక అధ్యక్షుడుగా ఇప్పుడు కొనసాగుతున్న గోమాస రాజం తప్పుకోవడం వలన మరియు నాయకుల కోరిక మేరకు తిరిగి అధ్యక్షుడిగా కొనసాగుటకు మనస్ఫూర్తిగా అంగీకరించడం జరిగినది ఇకనుండి ఎస్సీ కమిటీ హాల్ అభివృద్ధి కొరకు అదేవిధంగా దళిత సామాజిక వర్గాల హక్కుల కొరకు దళితుల ఆత్మ గౌరవం కోసం దళిత సంఘాల ఐక్యవేదికను మరింత బలోపేతం చేసుకొని ఉద్యమిస్తామని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాం పాల్గొన్న ప్రజా సంఘం నాయకులు గోమాస రాజాం దళిత సంఘాల ఐక్యవేదిక ప్రధాన కార్యదర్శి కాసర్ల యాదగిరి వర్కింగ్ ప్రెసిడెంట్ కళాలి నరసయ్య ఉపాధ్యక్షులు భతుళ్ళ రాజలింగు ఉపాధ్యక్షులు మాస మురళి చీఫ్ అడ్వైజర్ గంగారపు రమేష్ కార్యదర్శి కారంగుల మల్లేష్ కార్యదర్శి దాసరి బానయ్య కోశాధికారి కాసర్ల రాజనర్సు కార్యదర్శి సబ్బాని రాజనర్సు కార్యదర్శి ఆరెపల్లి రమేష్ ప్రచార కార్యదర్శి ఆకునూరి రాజ్ కుమార్ కార్యదర్శి మరియు సంఘం సలహాదారులు కళ్లె పెళ్లి నవీన్ ఏనగందుల శివాజీ బెద్దల మహేందర్ కుసున పెళ్లి నారాయణ పాముల రాజలింగు ప%శీ%గ రామచందర్ కంపెల్లిరాజం బెజ్జాల సంపత్ సంఘ సారయ్య దగం తిరుపతి డి చైతన్య ఏ కార్తీక్ భోగే రాజం అరికిల్ల దుర్గయ్య సుంకే ఐలయ్య కె మల్లేష్ గజ్జల సందీప్ కుమార్ బి .మహేంద్ర కుమార్ దళిత సంఘాల నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## మున్సిపల్ నిబంధనలను ఉల్లంఘిస్తూ రోడ్డుపైనే కూరగాయల విక్రయం..!

బెల్లంపల్లి అక్టోబర్ 01 (ప్రజా జ్యోతి) : మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి పట్టణంలో అక్టోబర్ 1 నుంచి రోడ్ల పై కూరగాయల అమ్మవద్దని మున్సి పల్ అధికారులు ఆదేశాలు జారీ చేశారు. అయినప్పటికీ మున్సిపల్ నిబంధనలు ఉల్లంఘిస్తూ రోడ్లపైనే కూరగాయలు విక్రయిస్తున్నారని, మున్సిపల్ అధికారులు పట్టించుకోవడం లేదని మార్కెట్ గదులకు అడ్వా న్స్ చెల్లించిన వ్యాపారస్తులు వాపోతున్నారు.

